

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

మంగళవారం 2 సెప్టెంబర్ 2025 7 పేజీలు




## వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన

# ఎమ్మెల్యే, కలెక్టర్

- నీట మునిగిన పంటలు, కొట్టుకుపోయిన రోడ్ల పరిశీలన
- నష్టం వివరాలను పక్కాగా సేకరించాలని అధికారులకు ఆదేశం
- అన్ని విధాలుగా ఆదుకుంటామని బాధిత రైతులకు వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వల్ల నష్టం వాటిల్లిన బోధన్ నియోజకవర్గంలోని వరద ప్రభావిత పర్యటించారు. గోదావరి ఉధృతి వల్ల నవీపేట్ మండలం యంచ, అల్జాపూర్, మిట్టాపూర్, కోస్లీ తదితర ప్రాంతాల్లో నీట మునిగిన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ప్రవాహం దాటికి కొట్టుకుపోయిన పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ రోడ్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, ధ్వంసమైన ట్రాన్స్ ఫార్మర్లు తదితర వాటిని పరిశీలించారు. వరద నీటిలో మునిగి ఇసుక మేటలు వేసిన వరి, మొక్కజొన్న, సోయా, పసుపు పంటలను పరిశీలించారు. కోస్లీ పుష్కర ఘాట్ వద్ద గోదావరి నది వరద ప్రవాహాన్ని గమనించారు. వరదల వల్ల వాటిల్లిన నష్టం గురించి, (మిగతా 2లో)





## వరద సహాయక చర్యలను అధికారులు

# కట్టుదిట్టంగా అందించాలి

- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- భారీ వర్షాలు , వరద సహాయం పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



వరద సహాయక చర్యలను అధికారులు కట్టుదిట్టంగా అందించాలి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం భారీ వర్షాలు , వరద సహాయంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.



# సిరిసిల్లకు వెళ్లే బ్రిడ్జి పరిస్థితిని సమీక్షించిన జిల్లా కలెక్టర్



- తాత్కాలిక రోడ్డు నుండి ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు వలన కామారెడ్డి నుంచి సిరిసిల్ల వెళ్లే బ్రిడ్జిపై నుంచి అధిక వరద వెళ్ళి బ్రిడ్జి చెడిపోయి రాకపోకలు ఆగిపోయినందున ఈ బ్రిడ్జిని సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ క్షేత్రస్థాయిలో పరిశీలించి తాత్కాలిక రోడ్డు నుండి రాకపోకలు ప్రారంభించేలా త్వరగా మరమ్మతులు పనులు పూర్తి (మిగతా 2లో)

## “ స్వచ్ఛంద రక్తదాన శిబిర “ కార్యక్రమాన్ని ప్రారంభించిన

# పోలీస్ కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

2లో




## కుక్కల బీభత్సంపై

# అధికారుల మౌనం ఎందుకు?

- ప్రతిరోజు చిన్నారులపై బీభత్సం
- దయనీయంగా వృద్ధుల దుస్థితి
- పాదచారులు, వాహనదారులపై ఎగబడుతున్న కుక్కలు
- పట్టింపు లేని అధికారులు మౌనమెందుకు

**సూర్య బీర్కూరు**

**సమాజంలో తరచుగా వినిపించే, అరిచే శబ్దం ఇప్పుడు పిల్లల ఆటపాటలది కాదు, వృద్ధుల కబురులది కాదు కుక్కలదే. గ్రామాలు, పట్టణాలు అన్న తేడా లేకుండా నేడు వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఇది ఇక చిన్న సమస్య కాదు, ఇది ప్రజా భద్రతా, ప్రజా ఆరోగ్య సంక్షోభంగా మారింది.**

**- ప్రతిరోజు చిన్నారులపై బీభత్సం.**

ఇటీవల రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వీధి కుక్కల దాడులు ప్రాణాంతకంగా మారాయి. ఒక చిన్నారి కుక్కల దాడిలో మృతి చెందిన ఘటన ప్రతి తల్లిదండ్రిని కుదిపేసింది. ఎవరూ ఊహించని సమయంలో, ఎటు వైపునుంచో దూసుకొచ్చే కుక్కల గుంపు పిల్లల ప్రాణా లను కబలిస్తోంది. బయట ఆడుకోవడమే కాదు, పాఠశాలకు వెళ్లడం కూడా పిల్లలకు ఒక (మిగతా 2లో)



# వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

*(మొదటి పేజీ తరువాయి)*

ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి బాధిత రైతులు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యే, కలెక్టర్లకు పరిస్థితి తీవ్రతను వివరిస్తూ ఆవేదన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బాధిత రైతులు, ప్రజలకు ధైర్యంగా ఉండాలని సూచించారు. వరదల వల్ల నష్టపోయిన వారిని ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. వాతావరణ మార్పుల ప్రభావంతో అతి భారీ వర్షాలు కురిసిన కారణంగా శ్రీరాంసాగర్ కు వరద పోటెత్తి గోదావరి పరీవాహక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని అన్నారు. నాలుగు రోజులుగా వరి పైరు, ఇతర పంటలు నీట మునిగి ఉండడం వల్ల చేతికందే పరిస్థితి లేకుండాపోయిందని అన్నారు. సమగ్ర వివరాలతో కూడిన పంట నష్టం నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని, బాధితులకు పరిహారం అందేలా కృషి చేస్తామని అన్నారు. కాగా, వరదల వల్ల వాటిల్లిన పంట నష్టం వివరాలను ఒక్క ఎకరం కూడా తప్పిపోకుండా పక్కాగా సేకరించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ట్రాన్స్కో అధికారులకు సూచించారు. దెబ్బతిన్న రోడ్లను కూడా వెంటనే మరమ్మతులు చేసి, రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, ప్రజలకు అండగా నిలవాలని హితవు పలికారు. కాగా, వరద తాకిడికి గురైన పంటల విషయంలో వ్యవసాయ అధికారులు అందించే సూచనలను పాటిస్తూ, పంటలను కాపాడుకునే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రైతులకు సూచించారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# కుక్కల బీభత్సంపై అధికారుల మౌనం ఎందుకు?

*(మొదటి పేజీ తరువాయి)*

సవాల్‌గా మారింది.

**- దయనీయంగా వృద్ధుల దుస్థితి.**

ఇంటి ముందర కూర్చోవడం, ఉదయం సాయంత్రం నడక చేయడం వృద్ధులకు ఇష్టమైన అలవాట్లు. కానీ నేడు వారు ఆ హక్కును కోల్పోతున్నారు. కుక్కల భయంతో బయటికి రావడమే జంకుతున్నారు. వాటి దాడికి వృద్ధులు పడిపోవడం, గాయపడడం, దాడి చెందడం తరచూ జరుగుతోంది.

**- పాదచారులు, వాహనదారులపై ఎగబడుతున్న కుక్కలు.**

రహదారులపై కుక్కల గుంపులు వాహన దారులను వెంబడించడం పరిపాటే.వాటి నుండి తప్పించుకోవడానికి ద్విచక్ర వాహనదారులు కిందపడి పోవడం,గాయపడడం నిత్యం చూస్తూనే ఉన్నాం. ఆసుపత్రుల్లో కుక్కకాట్ల విభాగం దాదాపు నిండుకుపోయినట్లే ఉంటుంది. రక్తం, రేబీస్ వ్యాక్సిన్ ఇంజెక్షన్ల కోసం రోగులు క్యూలోనిలబడటం ఇప్పుడు ఒక సాధారణ దృశ్యం అయిపోయింది.

**- పట్టింపు లేని అధికారులు మౌనమెందుకు.**

స్థానిక సంస్థలు, పంచాయతీలు, మున్సిపాలిటీలు ఈ సమస్యపై నిర్ణయాత్మక చర్యలు చేపట్టడం లేదు.గతంలో కుక్కల వంధీకరణ,వ్యాక్సినేషన్ కార్యక్రమాలు అమలులో ఉండేవి. పట్టుకున్న కుక్కలకు టీకాలు వేసి, కొన్నింటిని దూర ప్రాంతాలకు తరలించి వదిలే విధానం ఉండేది. ఇప్పుడు అది కనిపించడం లేదు.

**- జంతు హక్కుల సంఘాల ఒత్తిడి.**

కారణంఏదీ అయినా చివరికి నష్టపోతున్నది మాత్రం ప్రజలే.

**- సమస్యకు మూలాలు.**

నిపుణుల విశ్లేషణ ప్రకారం, అనియంత్రిత వృద్ధి, వంధీకరణ లేకపోవడంతో కుక్కల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఆహార వ్యర్థాలు ,చెత్త కుప్పలు, వీధుల్లో పడేసే ఆహార అవశేషాలు కుక్కలకు పెంపక కేంద్రాలుగా మారాయి. ప్రతి సంవత్సరం నిధులు కేటాయించినా అధికారుల నిర్లక్ష్యంలో వాటి వినియోగం లోపిస్తోంది. పరిష్కార మార్గాలు అన్వేషిస్తే వీటి దూకుడుకి కళ్లెం వేయొచ్చు. ఈ సమస్యకు తాత్కాలిక చర్యలు కాదు, సుదీర్ఘ వ్యూహం కావాలి మాస్ స్టెరిలైజేషన్(వంధీకరణ) %-% పెద్ద ఎత్తున శస్త్రచికిత్సలు జరపాలి. రేబీస్ వ్యాక్సినేషన్ , కుక్కలకు టీకాలు తప్పనిసరిగా ఇవ్వాలి. శానిటేషన్ మెరుగుదల , చెత్త సేకరణలో క్రమబద్ధత తీసుకురావాలి. కుక్కలకు ఆహారం వేసేటప్పుడు నియంత్రణ ఉండాలి. ప్రజలు భయపడకుండా రహదారులపై నడవగలగడం ఒక ప్రాథమిక హక్కు.దాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వం, స్థానిక సంస్థలదే.ఇది చిన్న సమస్య కాదని, పెద్ద ప్రజా ఆరోగ్య ముప్పుగా మారుతోందని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలి. ఆలస్యం చేస్తే మరిన్ని అమాయక ప్రాణాలు బలవుతాయి. ప్రజలపై దాడులు జరుగుతున్నా, చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నా, అధికారులు కదలకపోవడం వారి అలసత్వానికి నిదర్శనం. కుక్కల సమస్యను చిన్నదిగా తీసుకుంటే రేపు అది పెద్ద విషాదానికి దారి తీస్తుంది.ప్రాణాలను కాపాడడం, ప్రజలకు భద్రత కల్పించడం ప్రభుత్వపు అలాగే అధికారుల ప్రథమ కర్తవ్యం. అందులో నిర్లక్ష్యం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరానిది.

## గుర్తు తెలియని వాహనం ఢీ వ్యక్తి మృతి

**సూర్య రెంజల్**



గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరాల్లోకి వెళ్లితే ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో వీరన్న గుట్ట నుండి రెంజల్- సాటాపూర్ వెళ్లే మార్గమధ్యంలో గుర్తుతెలియని వ్యక్తికి సుమారు 40 సంవత్సరాలు వయసు గల యువకుడికి గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోవడంతో రోడ్డుపై పడి తలకు తీవ్రమైన గాయాలు కావడంతో పోలీసులు నిజామాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించిన చికిత్స నిర్వహిస్తున్న సమయంలో అర్ధరాత్రి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని ఎస్ఐ పేర్కొన్నారు. మృతుడు గ్రీన్ కలర్ టీ షర్ట్ బ్లూ కలర్ పాయింట్ ధరించి ఉన్నాడని ఎస్ఐ తెలిపారు. మృతుడి వివరాలు తెలిసినట్లయితే రెంజల్ పోలీసులను సంప్రదించవలసిందిగా సూచించారు. మృతదేహాన్ని జిల్లా కేంద్ర ఆస్పత్రి మార్చూరులో ఉంచినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

**సూర్య- నవీపేట్**



మండలంలో గల యంచ గోదావరి నది వంతెన పై గణేష్ నిమజ్జన ఏర్పాట్లను జిల్లా మున్సిపల్ డిప్యూటీ కమిషనర్లు సుదర్శన్ రెడ్డి, ముస్తాక్, రషీద్ లతో కలిసి స్థానిక ఏఎస్ఐ గఫర్ సోమవారం పరిశీలించారు. వినాయక నిమజ్జనానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా క్రేన్ ఏర్పాట్ల విషయమై క్రేన్ ఆపరేటర్లతో కలిసి చర్చించి వంతెన పై క్రేన్ ఏర్పాటు చేసే స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ ను రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలపడంతో సోమవారం రోజు ఉదయం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

### - సబ్ కలెక్టర్ కిరణ్మయి

**సూర్య బాన్సువాడ రూరల్**



సెప్టెంబర్ 2వ తేదీ నుండి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు, ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి, ఐ.ఎ.ఎస్. సూచించారు. ఇప్పటికే అధిక వర్షాల వలన డివిజన్ లో ఏర్పడిన ఇబ్బందు లను దృష్టిలో ఉంచుకొని, ముంపునకు గురయ్యే గ్రామాలు, ప్రమాదకరంగా ప్రవహించే వాగులు, వంకలు, ఓవర్ ఫ్లో అయ్యే చెరువులు, ప్రాజెక్టులు, తడిసిపోయిన పాత ఇండ్లు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభా లను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీ స్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు డివిజన్, జిల్లా స్థాయికి తెలియజేయా లని ఆమె స్పష్టం చేశారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ యంత్రాం గానికి సహకరించాలన్నారు. చేపల వేటకు వెళ్ళేవారు వేటకు వెళ్లకూడదని పశువుల కాపరులు, గొర్రెల కాపరులు వాగులు, వంకల పరివాహక ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## సిరిసిల్లకు వెళ్లే బ్రిడ్జి పరిస్థితిని సమీక్షించిన జిల్లా కలెక్టర్

*(మొదటి పేజీ తరువాయి)*

చేయాలనీ, తదుపరి రానున్న రెండు, మూడు రోజులు జిల్లాలో అధిక వర్ష సూచన ఉన్నది కావున ఇట్టి రోడ్డుకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్ అండ్ బి ఈఈ మోహన్ ను ఆదేశించారు. తదుపరి పల్వంచ గ్రామంలో సానిటేషన్ ను పరిశీలించి ఎక్కడ అపరిశుభ్ర పరిస్థితులు లేకుండా పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ను ఆదేశించారు. పల్వంచ గ్రామంలో అధిక వర్షాల వలన కూలిన ఇండ్లను పరిశీలించడం జరిగింది మరియు వాటికి సంబంధించిన ఆర్థిక సహాయం మంజూరుకు సంబంధించి బిల్లులు త్వరగా పంపాలని తహసీల్దార్ ని ఆదేశించారు. జిల్లాలో రేపటి నుంచి అధిక వర్షం పడే అవకాశం ఉన్నందున సిబ్బంది అందరూ కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎటువంటి ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం జరగకుండా చూడాలనీ తాసిల్దార్ గారిని ఆదేశించినారు. ఏదైనా అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్ళొద్దని ప్రజలకు సూచించినారు.అలాగే అంగన్వాడీ కేంద్రం ను సందర్శించి వంట గదిని పరిశీలించి పిల్లలకు పరిశుభ్రంగా వండి వేడి పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగన్వాడీ చిన్నారులను ఎత్తుకొని ముద్దుచేశారు.

## " స్వచ్ఛంద రక్తదాన శిబిర " కార్యక్రమాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడినటువంటి పోలీస్ ఫిల్లింగ్ స్టేషన్ యందు నేడు స్వచ్ఛంద రక్తదాన శిబిరం కార్యక్రమము ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి సారథ్యంలో నిర్వహించగా ముఖ్య అతిథులుగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య హాజరై ప్రారంభించడం జరిగింది. ముందుగా ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనడం నాకు ఎంతో గర్వకారణంగా ఉంది. ఒక్కొక్కరు ముందుకు వచ్చి రక్తం దానం చేస్తే, ఎన్నో ప్రాణాలు కాపాడగలము. ఇది ఒక మనిషి జీవితం కోసం మనం చేయగల గొప్ప సేవ. ప్రతీ ఒక్కరినీ ఈ మహత్తర కార్యంలో భాగస్వాములవ్వాలని కోరుకుంటున్నాను. మన రక్తం ఎవరికో ఒకరి ప్రాణాన్ని నిలబెట్టగలదు ు అది మనకు తెలుసు. అందుకే, ఎప్పుడైనా అవకాశం ఉన్నప్పుడల్లా రక్తదానం చేయండి. పోలీస్ శాఖ తరపున, సామాజిక బాధ్యతగా ఇటువంటి సేవా కార్యక్రమాల్లో ముందుంటామని మీకు హామీ ఇస్తున్నాం అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం యందు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ %వీ%. పూర్ణచంద్రరావు,, %ణసాం,(సా%), పోలీస్ వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ తిరుపతి , రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఆంజనేయులు మరియు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు మోహన్ కిషోర్ , అరుణ్ కుమార్ , అబ్దుల్ ఫర్హాన్ వి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన వరి పంటలను పరిశీలించిన ఏఈఓ

**సూర్య నాగిరెడ్డి పేట్**



ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు మండలంలోని గోలి లింగాల గ్రామంలో మంజీరా వరద నీటితో ముంపునకు గురైన వరి పంటలను సోమవారం ఏఈఓ ప్రశాంత్ కుమార్ క్షేత్రస్థాయిలో సర్వే నంబర్ల వారిగా ముంపునకు గురై నష్టపోయిన ప్రతి రైతు వివరాలను సేకరించినట్లు తెలిపారు. గోలి లింగాల గ్రామంలో సుమారు 200 ఎకరాలు నీట మునిగినట్లు ఆయన తెలిపారు.

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు అందజేత

**సూర్య రెంజల్**



వరద బాధితులకు బీజేపీ రాష్ట్ర నాయకులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి జన్మదినం సందర్భంగా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. సోమవారం ప్రకాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఉదయం సాతాపూర్‌లోని రామాలయంలో అభిషేకం, అర్చనలు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు క్యాతం యోగేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వరద బాధితులకు కుటుంబాలకు అవసరమైన నిత్యవసర సరుకులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మొండి వాగు రోడ్డు మరమ్మతులకు అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

**సూర్య రాజంపేట**

కామారెడ్డి మండలంలోని లింగాయపల్లి శివారులో మొండి వాగు వద్ద రహదారి భారీ వర్షాల ప్రభావంతో దెబ్బతింది. వర్షపు నీటికి రహదారి ఒక భాగం పూర్తిగా కొట్టుకుపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తాజాగా కురిసిన వర్షాలతో వాగులో వరద ప్రవాహం పెరిగి రహదారి నాశనం కావడం వల్ల గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా అంతరాయం కలిగాయి. స్థానిక ప్రజలు రోజువారీ పనుల కోసం రాజంపేట కామారెడ్డి వైపు వెళ్లడానికి ఈ మార్గాన్నే ప్రధానంగా ఉపయోగిస్తారు. రహదారి కొట్టుకుపోవడంతో ఈ గ్రామాల ప్రజలు బయటకు వెళ్లడం కష్టసాధ్యమైంది. గ్రామస్తులు చెబుతున్న వివరాల ప్రకారం, రహదారి కొట్టుకుపోయిన వెంటనే అధికారులు అక్కడికి చేరుకుని మొరం పోసి తాత్కాలికంగా రాకపోకలకు అనుకూలంగా మారుస్తామని హామీ ఇచ్చారు. అయితే వారు వేసిన మొరం వర్షపు నీటిలో కొద్దిసేపటికే కూలిపోయి మట్టి చెరుపుతో నిండి పోయింది. దాంతో ఆటోలు, బైకులు, ఇతర వాహనాలు



కూరుకుపోయి తరచూ దెబ్బతింటున్నాయి. పాఠశాలలకు వెళ్ళే పిల్లలు, ఉద్యోగాలకు వెళ్ళే ప్రజలు నడవడానికే ఇబ్బందులు పడుతున్నారు. "రహదారి పై మొరంపోసి వదిలేసి వెళ్లిపోవడం సమస్యను పరిష్కరించడం కాదు. అధికారులు నిజమైన మరమ్మతులు చేపట్టాలి" అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆటోలు, ట్రాక్టర్లు కూరుకుపోతే గంటల తరబడి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. పిల్లలను స్కూల్‌కి పంపడమే కష్టంగా మారింది."ఎవరైనా అనారోగ్యానికి గురైతే దవాఖానకి తీసుకెళ్ళడం అసాధ్యం అవుతోంది."ప్రజల సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నా అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదని వారు మండిపడుతు న్నారు. మొండి వాగు వద్ద శాశ్వత రహదారి లేకపోవడం వల్ల ప్రతిసారీ వర్షాకాలంలో ఇలాంటి సమస్యలు వస్తున్నాయని గ్రామస్తులు గుర్తు చేస్తున్నారు. "ప్రతి ఏడాది ఇదే సమస్య వస్తూనే ఉంది. స్థానిక నాయకులు, అధికారులు వాగ్దానాలు చేస్తారు కానీ అమలు జరగదు" అని వారు ఆరోపిస్తున్నారు. ఇలాంటి సమస్యలపై పంచాయతీ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ విభాగం, రోడ్లు-భవనాల శాఖ వెంటనే స్పందించి శాశ్వత రహదారి నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. లేకుంటే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశముందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రజలు సమిష్టిగా రోడ్డు వద్దే ఆందోళన చేపట్టాలని కూడా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. "మా పిల్లల ప్రాణాలకు, వాహనదారుల భద్రతకు ముప్పు ఏర్పడుతోంది. కనీసం ఇప్పుడు అయినా అధికారులు మేల్కొని వెంటనే పనులు చేపట్టాలి" అని వారు స్పష్టం చేస్తున్నారు.

## పాఠశాలలను దేవాలయాలుగా భావించాలి

**సూర్య- బిక్కనూర్**



ప్రతి విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలలను దేవాలయాలుగా భావించా లని, తపస్ జిల్లా అధ్యక్షుడు పుల్లం రాఘవరెడ్డి చెప్పారు. సోమవారం మండలంలోని తిప్పాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలలో మన పాఠశాల మన ఆత్మ గౌరవం పేరిట విద్యార్థినీ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల ఒక దేవాలయం అనే భావన కలిగించి మన పాఠశాలలను మనమే పరిశుభ్రంగా ఉంచుతూ,పాఠ శాల ఆస్తులను పరిరక్షిస్తూ,విద్య్నానంతో పాటు వ్యక్తిత్వ నిర్మాణం,సామాజిక స్పృహ కలిగి ఉండాలని,పాఠశాలల్లో కుల,మత,జాతి వివక్ష లేకుండా, దేశ సంప్రదాయాలను, సంస్కృతిని ప్రతి ఒక్కరూ అంకిత భావంతో అలవర్చుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు వాణిశ్రీ,ఉమారాణి,విష్ణుప్రియ, సురేష్,అజ్జు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీలో ప్రభుత్వం విఫలం

**సూర్య- బిక్కనూర్**



రైతులకు యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లూరి హనుమంత రెడ్డి ఆరోపించారు. సోమవారం మండలంలోని పెద్దమల్లారెడ్డిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు యూరియా కోసం రోజుల తరబడి నిరీక్షిస్తున్న లాభం లేకుండా పోయిందని, సరైన సమయంలో వరి పంటలకు యూరియా అందకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, యూరియాను అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, పోలీసుల పహారాలో రైతులకు యూరియా పంపిణీ చేయడం సిగ్గుచేటు అన్నారు. రైతులు ఇటీవల భారీ వర్షాలకు ఓవైపు పంట నష్టం,మరోవైపు యూరియా కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదన్నారు.పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ కోడూరి సాయ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రాజలింగం, మందలింగం, ఈరస్వామి, బ్రహ్మాచారి, వడ్ల శ్రీనివాస్, బండి రవి,ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో అన్న ప్రసాద కార్యక్రమలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలోని పడగల్, వేల్పూర్ ,పోచంపల్లి, తదితర గ్రామాలలో గణేష్ మండపాల వద్ద శ్రీ రామ్ యూత్ పోచంపల్లి, పడగల్ రెడ్డి యూత్, వేల్పూర్ ఫ్రెండ్స్ యూత్, ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాలను నిర్వహించారు. మొదటగా స్వామివారికి యజ్ఞయాగాలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పూజలు చేసి మహిళలు మంగళహారతులతో స్వామివారిని కొలిచారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల యువజన సంఘాలు కుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల్ పచ్చల నడుకుడ గ్రామంలో నూతనంగా మంజూరు అయిన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు అని చేసి చూపించడమే లక్ష్యమని పేదల పక్షాన ఎప్పుడూ ఉంటుందని అన్నారు. అనంతరం నూతన లబ్ధిదారులకు బియ్యాన్ని పంపిణీ చేశారు. నూతనంగా రేషన్ తీసుకున్న మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడు రుణపడి ఉంటామని అన్నారు రేషన్ కార్డు రావడం చాలా సంతోషం ఉందని అన్నారు . టిఆర్ఎస్ హయాంలో గత పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడం అలాగే చిన్న పిల్లలను రేషన్ కార్డులో యాడ్ చేయకపోవడం తో ఇబ్బందులు పడ్డామని తెలిపారు. రేషన్ తీసుకున్న మహిళలు అలాగే కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి అలాగే ఉత్తం కుమార్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి సునీల్ రెడ్డి సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుడాలమోహన్, జిల్లా కిషన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ టక్కరి గంగాధర్, ఘట్టవతల నర్సారెడ్డి, కురుమ సాయిరాం, నెహ్రూ లింగేశ్వర్, హాలేముద్దీన్, చిన్న ముత్తన్న ,గడ్డల నరసయ్య, జిల్లా భూమన్న, కురుమ రాజన్న, తదితరులు పాల్గొనడం జరిగినది.

## నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎంపిఆర్ ఫౌండేషన్

**సూర్య- నవీపేట్**



ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు గోదావరి నది ఉప్పొంగి ప్రవహించడంతో పరివాహక ప్రాంతాలైన మిట్టాపూర్, యంచ, అల్జాపూర్ గ్రామాలు వరదలో చిక్కుకొని మిట్టాపూర్, అల్జాపూర్ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న ఏంపిఆర్ ఫౌండేషన్ భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన చేతుల మీదుగా సోమవారం అల్జాపూర్, యంచ, మిట్టాపూర్ గ్రామాలలో గల 3 వందల మంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ద్యాగ సరీన్ మాట్లాడుతూ. అకాల వర్షాలతో నిరుపేదలు తీవ్ర ఇబ్బందులకు గురైన విషయం తెలుసుకొన్న ఎంపీఆర్ ఫౌండేషన్ భాజపా కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం చాలా అభినందనీయమని కొనియాడారు. అకాల వర్షాలతో వరదల్లో చిక్కుకున్న నియోజకవర్గ ప్రజలు, పంట పొలాలు నీట మునిగి అన్నదాతల విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న సందర్భంలో తన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉన్న మేడపాటి ప్రకాష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మైసరాద, పిల్లి శ్రీకాంత్, రాజేందర్ గౌడ్, బండారి రాజశేఖర్, రాము, భాను గౌడ్, గోపాల్, ప్రవీణ్, గంగాధర్ యాదవ్, సందీప్, శ్రీనివాస్, సాయి యోగేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో ప్రజావాణి

**సూర్య రాజంపేట**



రాజంపేటలో ప్రజావాణి కార్యక్రమం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు హాజరయ్యారు. ఇటీవల కురిసిన తీవ్ర వర్షాల కారణంగా వరదలు సంభవించి పంటలు, రహదారులు, నివాస గృహాలకు గణనీయమైన నష్టం కలిగినట్లు ప్రజలు వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ తహసీల్దార్‌తో పాటు సంబంధిత శాఖాధికారులు తక్షణమే పూర్తి స్థాయి నష్టపరిహార నివేదికలు సమర్పించాలన్నారు. అలాగే గ్రామాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయక చర్యలు వెంటనే అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జానకి. ఎంపీడీవో బాలకృష్ణ. మండల అధికారులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**





పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాల ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. సిపిఎస్ విధానానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమాలకు మద్దతుగా కళాశాలలో సైతం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ 'సిపిఎస్ వద్దని ఒపిఎస్ విధానం ద్వారానే ప్రభుత్వ ఉద్యోగులకు భవిష్యత్తు మీద భరోసా ఉంటుందని., రిటైర్మెంట్ అనంతర జీవితం గురించి చింత ఉండదని" అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే కిష్టయ్య, ఐక్యూఏసి మరియు అకాడమిక్ సమన్వయకర్తలు అంకం జయప్రకాష్, డాక్టర్ పి విశ్వప్రసాద్ ఆయా విభాగాల అధిపతులు, సహాయ ఆచార్యులు, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద మహా అన్నదాన ప్రసాద వితరణ

**సూర్య రెంజల్**



వినాయక శరన్న నవరా త్రుల్లో భాగంగా ఆరవ రోజు వికట వినాయకు డిగా దర్శనమిస్తూ మండపాలలో కొలువు దీరి నడు. సోమవారం ఆరవ రోజు సందర్భంగా రెంజల్ మండల కేంద్రంలోని శ్రీ రామ మున్నూరు కాపు గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా పూజ కార్యక్రమాన్ని వేద పండి తుల మంత్రోచ్ఛరణల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించి, భక్తుల అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ త్రిలింగ శివాలయం గణేష్ మండలి వద్ద మరియు రెడ్డి కా సంగం గణేష్ మండపాల వద్ద, శ్రీ బాలల గణేష్ మండలి వద్ద, అన్నప్రసాధన వితరణ కార్యక్రమాలను చేపట్టారు. మండలంలోని ఆయా గ్రామాలలో కూడా గణేష్ మండపాల వద్ద అన్న ప్రసాదన్న కార్యక్రమాలను మండపాల నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు అధ్యక్షులు శేఖర్, గణేష్ మండపాల నిర్వాకులు, మహిళలు, యువతి, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## భారతి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు**

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో భారతి ఫౌం డేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనీయమని, జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్ చెప్పారు. సోమవారం మండల కేంద్రంలో వరద బాధి తులకు భారతి ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతి ఫౌండేషన్ ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, ఈ సందర్భ ంగా వ్యవస్థాపక అధ్యక్షుడు రాజబాబు గౌడ్ ను అభినందించారు. అనంతం భారతి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,న్యాయవాది రాజబాబు గౌడ్ 250 కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమ ంలో సీనియర్ న్యాయవాది శ్రీధర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడికొండ మల్లేశం,దేవిశెట్టి శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీనివాస్, సిద్ధారెడ్డి,శ్రీకాంత్, కళ్యాణ్, సందీప్,తేజ,విష్ణు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# తండాలలో త్వరలోనే రోడ్ల మరమ్మత్తు, విద్యుత్ పునరుద్ధీకరణ

**- మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం కృషి తో తండావాసులకు ఊరట..!**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జిత్యతండా గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు తండాకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో, వరదల ప్రభావంతో నాలుగు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు చెడిపోయాయని, నాలుగో విద్యుత్ స్తంభాలు పడిపోయాయని తండావాసులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ తక్షణమే స్పందించి స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సోమవారం సత్యనారాయణ స్వయంగా గ్రామస్థులతో మాట్లాడి సమస్యలను సేకరించి సంబంధిత అధికారులను సంప్రదించారు పంచాయతీరాజ్ శాఖ డి.ఇ గిరిధర్, ఏ.ఇ పిచ్చయ్య తో చరవాణిలో మాట్లాడి రోడ్డు సమస్యను వివరించారు. దీనిపై అధికారులు క్లౌడ్ బరస్ట్ కారణంగా అనేక గ్రామాల్లో సమస్యలు ఏర్పడినప్పటికీ దశలవారీగా పరిష్కరిస్తున్నామని, జిత్యతండ రహదారిని కూడా అత్యంత త్వరలోనే పూర్తిగా పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. అలా గే విద్యుత్ శాఖ ఏ.ఇ వెంకటస్వామి తో చరవా ణిలో మాట్లాడి చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్లు, వరద ల కారణంగా కూలిన స్తంభాల విషయాన్ని తెలి యజేశారు. దీనికి ఆయన స్పందిస్తూ రోడ్డు క్లియ ర్ అయ్యేసరికి వెంటనే ట్రాన్స్ఫార్మర్లు మరమ్మతు చేస్తామని, నేల కూలిన విద్యుత్ స్తంభాల స్థానం లో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తామ ని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. కుడుముల సత్యనారాయణ గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి అధికారులతో ఫోన్‌లో సమస్యల పరిష్కారం త్వరగా జరుగుతుందని వారికి నమ్మకం కలిగించారు. దీంతో గ్రామస్థులకు కొంత ఊరట కలిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యే మదన్మోహన్ కు మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. తండాకు విద్యుత్ సదుపాయం, రోడ్డు పునరుద్ధరణ త్వరలో కలుగుతుందని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సామెల్, సొసైటీ మాజీ చైర్మన్ బోండ్ల సాయిలు, సొసైటీ డైరెక్టర్ సుఖేందర్ రెడ్డి, జిత్యతండా మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, లడ్డు నాయక్, సీతారం, శ్రీకాంత్, వెంకటేష్ నాయక్, చందర్ నాయక్, పాండు నాయక్, బల్యా నాయక్, లక్ష్మన్నాయక్ తదితరులు తండావాసులు ఉన్నారు.

## రావణ సేన గణపతికి ప్రత్యేక పూజలు..అన్నదానం

**సూర్య కామారెడ్డి టౌన్**



12వ వార్డులో రావణ సేన గణేష్ మండలిఆధ్వర్యంలో మొదటి వార్షికోత్సవం ను పురస్కరించుకొని సోమవారం రోజున అన్నదానం చేయడం, జరిగింది. అన్నదాన కార్యక్రమంలో మీసాల అనసూయ మల్లికార్జున్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఈ అన్నదాన కార్యక్రమానికి 12వ వార్డు బిజెపి ఇంచార్జ్ చిన్నోళ్ల రజినీకాంత్ , మున్నూరు కాపు సంఘం నాయకులు గోవర్ధన్ ,గోపాల్ , కృష్ణ శ్యామ్ శివాజీ యూత్ సభ్యులు సుమారు 15 మంది సభ్యులతో పాటు కాలనీవాసులు తదితరులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

**- మున్సిపల్ కమిషనర్ మహేష్**

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు ఎస్సీ కాలనీలో ఇటీవల కురిసిన వర్షాలకు వీధులన్నీ అస్తవ్యస్తంగా మారడంతో సోమవారం కాలనీకి చెందిన సుమారు 30 మంది యువకులు సొంతంగా వీధుల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాలకు వీధి రోడ్ల వెంబడి దట్టంగా పెరిగిన గడ్డి, పొదలను యువకులంతా కలిసికట్టుగా పనిచేస్తూ తొలగించారు. మున్సిపల్ కమిషనర్ మహేష్ యువకులతో పాటు పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరూ ఆరోగ్యంగా ఉంటారని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఒక మార్పు అభివృద్ధికి మలుపు అని పారిశుద్ధ్యం పట్ల అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. కాలనీకి చెందిన యువకులందరూ కలిసికట్టుగా పరిసరాలను పరిశుభ్రం చేసుకుంటూ ఇతరులకు ఆదర్శంగా నిలిచారని అభినందించారు. అనంతరం కొంతమంది యువకులను మున్సిపల్ కమిషనర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కాలనీకి చెందిన యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య బాన్సువాడ రూరల్**




బాన్సువాడ ఎస్ ఆర్ ఎన్ కె ప్ర భుత్వ డిగ్రీ కళాశాలలో 2025- 26 విద్యా సంవత్సరానికి అతిథి అధ్యాపక పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సి పల్ డాక్టర్ ఐ.గంగాధర్ తెలిపారు. తెలుగు, ఇంగ్లీషు మీడియంలో కంప్యూటర్ అప్లికేషన్, కామర్స్ సబ్జెక్టులలో పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొ న్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 2న సాయంత్రం నాలుగు గంటల లోగా దరఖాస్తులను కళాశాలలో అందజే యాలని, 3న కామరెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు ఉంటాయని అన్నారు. సెట్, నెట్, పీ హెచ్ డీ అనుభవం కలిగిన అభ్యర్థు లకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.

## దేవునిపల్లి బిజెపి నాయకునికి ఘనంగా సన్మానం

**సూర్య కామారెడ్డి: టౌన్**



దేవునిపల్లి లోని 12,10వ వార్డ్ లలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల నిర్వాహకుల అన్నప్రసాద ఆహ్వాన మేరకు ముఖ్య అతిథి గా విచ్చేసిన 12వ వార్డు ఇంచార్జి చిన్నోళ్ల రజినీకాంత్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆకుల భరత్, పెద్దోళ్ల గోపాల్ , కె .గోవర్ధన్, కె.రజినీకాంత్, ఎస్.ప్రభాకర్ కె. రాజలింగం పాల్గొన్నారు.

## నష్టపరిహారం వెంటనే అందించాలి

**- తాహాసిల్దార్ కు సిపిఎం వినతిపత్రం**

**సూర్య- నవీపేట్**




వరద బాధితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తాహాసిల్దార్ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాయక్ వాడి శ్రీనివాస్ మాట్లాడు తూ. గత 70 సంవత్సరాలలో ఎన్నడు లేని విధంగా వరదలు రావడంతో గోదావరి నది పరివాహక ప్రాంతాలైన కోస్లి, మిట్టాపూర్, యంచ, నందిగా ం, బినోల, తుంగని, నాళేశ్వర్ గ్రామాలలో భారీగా పంట నష్టం వాటిల్లింద ని ఆయన అన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల అంచనా ప్రకారం 6 వేల ఎకరాల ను పంట నష్టం జరిగినట్లు తెలిపారని, రైతులు అప్పుల పా లు కాకుండా ఉండాలంటే ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణ సహా యంగా ఎకరానికి 25 వేల నష్టపరిహారాన్ని అందజేసి, వరద బాధితులకు నిత్యవసర సరుకు లతో పాటు 3 వేల రూపాయలను అందజేయాలని డిమాండ్ చేశారు. కొట్టుకుపోయిన రహదారులను మరమ్మతు చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయాలని కోరి నారు. ఈ కార్యక్ర మంలో దేవేందర్ సింగ్, షేక్ మహబూబ్, పోగుల వసంత్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ లిస్టులో తప్పులను సరి చేయాలి

**సూర్య- బిక్కనూర్**



స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఆయా గ్రామ పం చాయతీల ఎదుట ఏర్పాటు చేసిన నూతన ఓటర్ జాబి తాలో తప్పులు ఉన్నా యని, అధికారులు వాటిని సరిచేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో జిల్లా సమాచార హక్కు చట్ట ప్రతినిధి గంగల రవీందర్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఇంట్లో ఉన్న ఓటర్లను వేరువేరు పోలింగ్ బూతులలో ఉండడంవల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సరైన పద్ధతిలో వార్డు మ్యాపింగ్ చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి గందరగోళం లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో సునీత దేవి, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డిలకు ఫిర్యాదు చేశాడు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**సూర్య,బీర్కూర్**



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాలే రమేష్ నోటు పుస్తకాలను పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు మొదటి మెట్టుగా పదవ తరగతి పరీక్షల్లో దిగ్విజయంగా పాసై భవిష్యత్తుకు గట్టి పునాది వేసుకో వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ మేకల గాలయ్య, జోన్ చైర్మన్ కొట్టురి సంతోష్, సీనియర్ లయన్స్ మేకల విట్టల్, రషీద్, ప్రభుదాస్, కార్తీక్ ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు రాధాకృష్ణ, క్యాకయ్య, శివరాం తదితరులు ఉన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయ విస్తీర్ణ అధికారి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామ శివారులో సోమవారం ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను వ్యవసాయ విస్తీర్ణ అధికారి వినోద్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న వరి పంటను, మొక్కజొన్న, ఇతర కూరగాయ పంటలను పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని అధికారులకు నివేదిక సమర్పిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ భూమిరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు

## అంక్సాపూర్ లో క్షయ వ్యాధి పరీక్షలు

**సూర్య వేల్పూర్**




అంక్సాపూర్ గ్రామంలో ని క్షయ వ్యాధి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఉప కేంద్రం లో చాతి ఎక్రే మరియు తెమడ పరీక్షలు చేయడం జరిగిందని సిహెచ్ ఓ నారా యణ తెలిపారు. ఇందులో భాగంగా 150 మందికి ఎక్రే రే తీయడం జరిగిందని 120 మందికి తెమడ పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో టెక్నీషియన్ సూపర్వైజర్ గౌస్ ఎం పి హెచ్ ఓ వేణు, స్థానిక సిస్టర్స్ సూపర్వైజర్స్ ఎస్తేర్, తబిత, ఏఎన్ఎం శ్రీలత ,ఆశ వర్కర్లు నోడల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం ఈ నెల 6న

**సూర్య మోపాల్**



నిజామాబాద్ సార్వ జనిక్ గణేష్ మండలి వినాయక నిమజ్జనం ఈ నెల 6వ తేదీన చేయనున్నట్లు సర్వజనిక్ గణేష్ మండలి ఛైర్మెన్ బంటు గణేష్ ప్రకటించారు. 7వ తేదీన చంద్రగ్రహణం ఉండడంతో వినాయక నిమజ్జనాలపై సందేహాలు నెలకొన్న నేపత్యంలో ఆయన స్పష్టత ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గణేష్ మండళ్ళ నిర్వాహకులు ఈ విషయాన్ని గమనించాల్సిందిగా ఆయన కోరారు. గణేష్ శోభయాత్ర మధ్యాహ్నం దుబ్బ, బలగంగాధర్ తిలక్ చౌరస్తా నుంచి ప్రారంభం అవుతుందని,నగరంలోని గణేష్ మండళ్ళ నిర్వాహకులు తమ తమ వినాయకులను రథం వెనుక నడిపే విధంగా చూడాలని కోరారు.

# నష్టపరిహారం అందేలా చర్యలు చేపడతాం

### - ప్రతి రైతును ఆదుకుంటాం - మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య రెంజల్**

ఇటీవల కురిసిన వర్షాలకు వరద ఉధృతి నీట మునిగిపోయిన పంటలను యొక్క నివేదిక ఆధారంగా రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు చేపడతామని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం రెంజల్ మండలంలోని తాడిబిలోలి, బోర్గం, నీలా, కందకుర్తి త్రివేణి సంగమం గోదావరి నది పరివాహక ప్రాంతంలో నీట మునిగిపోయిన టువంటి సోయ,వరి, ఆరుతడి పంటలను ఎమ్మెల్యే పరిశీలించారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేసి నీట మునిగిపోయి నటువంటి





పంటల యొక్క నివేదికను సిద్ధం చేసి ఉన్నత అధికారులకు, ప్రభుత్వానికి అందించాల న్నారు. గత ప్రభుత్వ హాయంలో రైతులకు నష్ట పోయిన టువంటి పంటల నష్టపరిహారం చెల్లించ లేద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారులకు వచ్చినాక రైతుల సంక్షేమం కోసం పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు. నష్టపోయిన రైతుల పంటలకు పరిహారం అందేలా చూస్తామని, నీటిలో మునిగిపోయి ట్రాన్స్ఫార్మర్లను మరమ్మత్తులు చేయించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఆయన వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఉర్దూ అకాడమీకి చైర్మన్ తాహెర్బిన్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి సిద్ధిరామేశ్వర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, మాజీ ఏఎంసీ ఉపాధ్యక్షుడు ధనుంజయ్, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు ఎంఎల్ రాజు, సురేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ లు జావిదోద్దీన్, కలీమ్ బేగ్, ఓబిసి మండల అధ్యక్షుడు లచ్చవార్ నితిన్, సీనియర్ నాయకులు సిహెచ్ రాములు, సాయిబాబా గౌడ్, గయాసోద్దీన్, ఒడ్డెక్క మోహన్, నరసయ్య,బాబు నాయక్, రవి, శ్రీకాంత్, ఆవెజ్ బేగ్, పురకాన్, అనిల్, సిరాజ్, యాపార శంకర్, సాయిలు, ఆయా శాఖల అధికారులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నూతన తహసిల్దార్ గా అనిల్ కుమార్

**సూర్య పెద్ద కొడప్గల్**



పెద్ద కొడప్గల్ నూతన తహసీల్దార్ గా అనిల్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పెద్ద కొడప్గల్ తహసిల్దార్ గా విధులు నిర్వహించిన దశరథ్ పదవి విరమణ చేయడంతో అతని స్థానంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం లో డీ ఏ ఓ గా విధులు నిర్వహిస్తున్న అనిల్ కుమార్ బదిలీ పై వచ్చారు.

## భారీ ఎత్తున అన్న దానం

**సూర్య కామారెడ్డి టౌన్**



శివపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో సోమవారం రోజున కామారెడ్డి పట్టణంలో కొత్త బస్టాండ్ ప్రాంతంలో 17వ వార్షికోత్సవం పురస్కరించుకొని ప్రతి సంవత్సరము శివపుత్ర గణేష్ మండలి వారు ఘనంగా గణపతిని కొలుస్తూ నవరాత్రులు పురస్కరించుకొని ప్రతి సంవత్సరం చేసే అన్న ప్రసాదాన్ని సోమవారం రోజున భారీ ఎత్తున చేయ డం జరిగింది సుమారు 5వేల మందికి అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సుమారు పట్టణంలోని ప్రజలు అందరూ భారీ ఎత్తున అన్న ప్రసాద్ ని స్వీకరించారు , ఈ యొక్క గణేష్ మండలి ఏర్పడి సుమారు 17 సంవత్సరాలవుతుంది ఈ 17వ వార్షికోత్సవం పురస్కరిం చుకొని ఈ కార్యక్రమంలో గణేష్ మండలి సభ్యులు లక్ష్మీనారాయణ చిన్న శివారెడ్డి బ్రహ్మారెడ్డి హరి శేసిరెడ్డి ప్రభాకరు జానయ్య శ్రీనివాస్ రెడ్డి మల్లికార్జున్ నాగరాజు గాంధీ ఇతర కమిటీ సభ్యులు భారీ ఎత్తున అన్న ప్రసాద కార్యక్రమం చేయడం జరిగింది

## సిపిఎస్ ను రద్దు చేయాలని ఇందిరా పార్క్ కు తరలిన ఉపాధ్యాయులు

### -పి ఆర్ టి యు నాయకులు పట్లోళ్ల శ్రీనివాస్...!

**సూర్య ఎల్లారెడ్డి**



కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సీపీఎస్) రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం హైదరాబాద్ లోని ఇంది రా పార్క్ దగ్గర నిర్వహించతలపెట్టిన ధర్నా కు ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రం నుంచి ఉపాధ్యాయ బృందం పీఆర్టియు ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘ నాయకులు పట్లోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పెన్షన్ ఉద్యోగుల హక్కు అని అన్నారు. 20 ఏళ్లుగా సీపీఎస్ ఉద్యోగులు అన్యాయానికి గురవుతున్నారని, పాత పెన్షన్ విధానాన్ని(ఓపిఎస్) అమలుచేసి వారి ఆకాంక్షలు నెరవేర్చాలని ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ఎల్లారెడ్డి మండలం నుంచి ప్రత్యేక వాహనాల లో 55 మంది ఉపాధ్యాయులు తరలి వెళ్ళినట్లు వారు తెలిపారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, నరేష్, లక్ష్మణ్, నాగరాజు, వినయ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతుకు 40 వేల పరిహారం చెల్లించాలి

### -టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు భీమ్రావు ప్రభుత్వానికి డిమాండ్

**సూర్య,లింగంపేట్**



పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 40 వేల రూపాయల చొప్పున ప్రభు త్వం చెల్లించాలని టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు భీమ్రావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు తహసిల్దార్ సురేష్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న కురిసిన భారీ వర్షాలకు లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ చౌదరి చెరువు తోపాటు వివిధ గ్రామాల్లో చెరువులు,కుంటలు తెగిపోయి వరి పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు నష్టపోయారని అన్నారు.పంట నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం 40 వేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు విశ్వేశ్వర్ శర్మ,బండారి వెంకటరెడ్డి,టిడిపి నాయకు లు కృష్ణ, రాములు,సాయిలు, పోచయ్య, తిరుపతి,నాణ్య నాయక్,జగ్గయ్య నాయక్, కిషన్, రాజు,రమేష్, సాయిలు,నర్సింలు,కాశీరాం,కృష్ణ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయి రాఘవేంద్ర గణేష్ మండలి వద్ద ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఆర్డీవో , తహసిల్దార్ ప్రేమ్ కుమార్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో గణపతి నవరాత్రుల సందర్భంగా సోమవారం మూడవ వార్డ్ లో వెలసిన సాయి రాఘవేంద్ర గణేష్ మండలి వద్ద ఆర్డిఓ పార్థసింహారెడ్డి, తహసి ల్దార్ ప్రేమ్ కుమార్ లు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు, అనంతరం ప్రసా దం స్వీకరించారు గణేష్ మండలి వారితో మాట్లాడి భక్తితో నవరాత్రులు జరుపుకోవాలని ఆయన సూచించారు వినాయకుని పూజ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, గిర్ధవార్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శ్వేత, తదితరులు ఉన్నారని సాయి రాఘవేంద్ర గణేష్ మండలి ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, తెలిపారు గణేష్ మండలి సభ్యులు సెక్రటరీ శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ లింగ గౌడ్, కోశాధికారి అనిల్ కుమార్ గౌడ్, పాల్గొన్నారు

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్ర కరణ్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి దయతో విఘ్నాలు తొలగి ప్రజాపాలనలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, నరసింహారెడ్డి, విజయ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, అఖిలపక్ష నాయకులు, మండల అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐకెపి సీసీ లకు స్థాన చలనం

**సూర్య రెంజల్**



మండలంలోని మహిళా సమైక్య సంఘంలో విధులు నిర్వహిస్తున్న టువంటి ఐకెపి సీసీ లకు స్థానచలనం అయినట్లు సమాచారం. మండల కేంద్రానికి చెందిన క్లస్టర్ శశి శ్యామలను బోర్గం తాడిబిలోలీకి, భాస్కర్ ను రెంజల్ కేంద్రానికి, కృష్ణను దూపల్లి కి, శివకుమార్ ను కందకుర్తి ,సాటాపూర్ కు, బాగేపల్లి కి పోశెట్టి, నీలా క్లస్టర్ కు మణి వారు నూతనంగా సీసీలుగా బాధ్యతలు చేపట్టినట్లు ఐకెపి ఎపిఎం తెలిపారు. నీలా రాజయ్యను, సాటాపూర్ సునితను ఎడపల్లి- నవిపేట్ మండలాలకు బదిలీ అయినట్లు ఆయన పేర్కొన్నారు.

## లయన్స్ ఆద్వర్యంలో పోషకాహార దినోత్సవం

**సూర్య ఇందూర్**



లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్ ఆద్వర్యంలో సోమవారం నిజామాబాద్ కంటేశ్వర్ లోని గుర్బాబాది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ పోషకాహార దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు, ఎనర్జీ డ్రింక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఆర్కిటెక్ట్ ,లయన్స్ క్లబ్ డైరెక్టర్ కె. వెంకటేష్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు..క్రమం తప్పకుండా బడికి రావాలని అన్నారు.ఆరోగ్యం కోసం పోషకాహారం తీసుకోవాలన్నారు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూరు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని పేద విద్యార్థులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు అబ్బాయి లింబాద్రి,పూర్వాధ్యక్షులు చింతల గంగాదాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నస్వామి,ఉపాధ్యాయురాలు శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో అరుదైన శస్త్రచికిత్స

### - డాక్టర్ ఈట్టం రవీంద్ర మోహన్

**సూర్య,ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ లో అండాశయ కంతిని శస్త్ర చికిత్స ద్వారా తొలగించినట్లు డాక్టర్ రవీంద్ర మోహన్ తెలిపారు వివరాల్లోకి వెళ్తే ఎల్లారెడ్డి డివిజ న్లోని నాగిరెడ్డిపేట్ మండలం కన్నా రెడ్డి గ్రామానికి చెందిన అనురాధ (32) నాలుగు రోజుల క్రితం ఆకస్మికంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ హైదరాబాద్లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేరగా, పరీక్షల అనంతరం అండాశయ కంతి తొలగింపు అవసరమని వైద్యులు సూచించారు. అయితే ఆపరేషన్ ఆలస్యం కావడంతో నొప్పి భరించలేక చివరకు ఎల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు రాగా ఇక్కడి వైద్యులు డాక్టర్ ఇట్టం రవీంద్ర మోహన్ అధునాతన సాంకేతిక పరికరాల ద్వారా అండాశయంలో కంతి ఉన్నట్లు రోగి కుటుంబ సభ్యులకు తెలియజేశారు వెంటనే శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు వైద్య నిపుణులు డాక్టర్ రవీంద్ర మోహన్ రోగికి శస్త్ర చికిత్స ద్వారా 2.5 కిలోల బరువున్న అండాశయ కంతిని తొలగించినట్లు తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యం క్రమంగా మెరుగవు తోందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అనురాధ కుటుంబ సభ్యులకు డాక్టర్ రవీంద్ర మోహన్ తెలిపారు.

## చీనూర్ లో ఘనంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డి పేట్ మండలంలోని చీనూర్ గ్రామంలో సోమవారం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గ్రామంలో భక్తులు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామానికి చెందిన వేద పండితులు గోపాల్ చారి ఆధ్వర్యంలో ఈ కళ్యాణ మహోత్సవం జరిగింది.ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామానికి చెందిన భక్తులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ముఖ్య మంత్రి పటానికి కాంగ్రెస్ బాల్కొండ మండల కార్యకర్తల క్షీరాభిషేకం

**సూర్య బాల్కొండ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని బాల్కొండ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసారు ఈ నిర్ణయం బీసీ వర్గాలకు గొప్ప అవకాశాలను కల్పిస్తుంది, సామాజిక, ఆర్థిక ఉన్నతికి దోహదపడుతుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బిల్లులను ఆమోదించి, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తివేసి, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం చేసింది. ఇది చారిత్రాత్మకమైన నిర్ణయం మరియు మా మండలంలోని



బీసీ సమాజానికి బలాన్ని ఇస్తుంది. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇంచార్జ్ మినిస్టర్ సీతక్క చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేసి అనంతరం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ,మంత్రి వర్గ మండలికి బాల్కొండ తాసిల్దార్ ద్వారా బాల్కొండ కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞత అభినందనలు తీర్మానాన్ని పంపడం జరిగింది, బీసీ సమాజ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొంది, అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో బాల్కొండ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్. బాల్కొండ మండల కార్యవర్గ సభ్యులు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు...

## ముప్కాల్ బృందావనం లో భారత్ గణేషుడు

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



ముప్కల్ మండల కేంద్రంలోని భారత్ గణేష్ మండలి వద్ద బృందావనంలో కృష్ణుడు ఎలాగైతే ఉంటాడో బృందావనంలో గణేశుడు ఉంటే ఎలా ఉంటుందో అద్భుతంగా చూపించారు. ఈ భారత్ గణేష్ మండలి 50 సంవత్సరాలు నుండి నిర్విరామంగా పెద్దలనుంచి చిన్నలదాకా రకరకాల గణేశులు వివిధ రకాలైన డెకరేషన్లతో గ్రామంలో ప్రజలందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తూ నిలబడడం జరుగుతుంది. ఈ గణేష్ ని వద్ద భక్తిశ్రద్ధలతో నిర్వహించే పూజలు తొమ్మిది రోజులు పాటు కొనసాగుతాయి. మహా అన్నదాన కార్యక్రమంలో మండలంలోని ప్రజలందరూ ఇక్కడ వచ్చి భోజనం చేసి వెళ్తారు. ఈ భారత్ గణేష్ మండలి లో తాటిపాముల నవీన్ కొత్త రకంగా వినాయకుని ఉంచడానికి ఇష్టపడతాడు. ఈ మండలంలో లిఖిత్, మనీష్, అక్షయ్, తదితర యువకులతో నిండిఉంది

## అన్న ప్రసాద కార్యక్రమానికి 8000 విరాళం

**సూర్య వేల్పూర్**



పడగల్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు ,గ్రామంలో బీసీ హాస్టల్ లో విద్యార్థులు ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద అన్నదాన కార్యక్రమం కొరకు 8000/-ఇవ్వడం విరాళంగా అందించారు. ఆ గణనాధుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల ప్రధాన కార్యదర్శి భానుచందర్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ అంగు రమేష్, మాజీ మండల యువ మోర్చా అధ్యక్షుడు బద్దం సురేష్, బూత్ అధ్యక్షులు ప్రవీణ్, రాజేందర్, మోహన్, రఘు, ఆనంద్ ,వినోద్, కృష్ణ ప్రసాద్, దొడ్డి కింది రాజేందర్, రాజేష్, బాలు, శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు

## లింగంపేట్ ఓం గణేష్ మండలి బంపర్ ఆఫర్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలొ ఓం గణేష్ మండలి ఆధ్వర్యంలో బంపర్ ఆఫర్ ప్రకటించి ఒడం జరిగిందని ఓం గణేష్ మండలి యూత్ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లింగంపేట్ గ్రామ పంచాయతీ ఆవరణలొ వినాయక విగ్రహం ఏర్పాటు చేశామన్నారు.లడ్డు వేలం పాటలో 5 కిలోల లడ్డు,తో పాటు ఎలక్ట్రిక్ స్కూటీని విజేతకు బహుమతిస్తామని తెలిపారు.లడ్డు టోకెన్ ధర 250/-రూపాయలు మాత్రమే నిర్ణయించామన్నారు.ప్టెంబర్ ఒకటవ తేదీ నుండి టోకెన్లు ప్రారంభించా మన్నారు. ఈనెల 5 వరకు లడ్డు టోకెన్లు నిలిపి వే యబడతాయని పరిమితి టోకెన్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు,లింగంపేట్ గ్రామ ప్రజలు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని అన్నారు.మిగత వివరాలకు 9346349329, 8096598048 ఈ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలుసు కోవాలన్నారు.

## విద్యార్థి అదృశ్యం కేసు నమోదు

**సూర్య రెంజల్**



విద్యార్థి అదృశ్యమైన కేసు నమోదైనట్లు ఎస్ఐ చంద్ర మోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట గ్రామానికి చెందిన శివకుమార్ 16 సంవత్సరాల విద్యార్థి పదవ తరగతి చదువుతున్నాడని ఎస్సై తెలిపారు. విద్యార్థి మొబైల్ ఫోన్లో బాగా వాడడంతో తండ్రి మందలించడంతో గత రాత్రి 9 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లాడని నేటి వరకు తిరిగి రాకపోవడంతో తండ్రి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య బీబీపేట్**

జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మరియు ఆర్ & బి ఇఇ మోహన్ తో కలిసి సోమవారం బీబీపేట మండలంలో పర్యటించి అధిక వర్షాలతో దెబ్బతిన్న బీబీపేట్ బ్రిడ్జికి చేపట్టిన పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బీబీపేట్ నుండి సిద్దిపేట జిల్లాలోని దుబ్బాకను అనుసంధానించే ముఖ్యమైన వంతెన ఇదని వంతెన పునరుద్దరణ కోసం నిధుల కొరత లేదని అధికారులు వంతెన పునరుద్దరణ పనులపై మొత్తం దృష్టిపెట్టి యుద్ధప్రాతిపదికన వంతెన పునరుద్దరణ పనులు నిర్వహించి. బీబీపేట్ వంతెనను ప్రజల రవాణా కొరకు ఉపయోగంలోకి తీసుకు రావాలని ఆర్ & బి ఇఇ మోహన్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్య తనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 46 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులనుండి వివిధ సమస్యలపై జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీఓ వీణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మరోసారి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ అధికారులు జాగ్రత్త

**- జిల్లా కలెక్టర్ఆశీష్ సంఘ్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




జిల్లాలో మరోసారి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలో జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షం అనంతరం జిల్లాలో వివిధ శాఖలవారీగా చేపట్టిన పునరుద్దరణ పనులను వేగవంతం చేసి సాధారణ ప్రజాజీవనానికి ఇబ్బందులను తొలగించాలని అన్నారు. జిల్లాలో శానిటేషన్ కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని, గురుకుల విద్యాలయాలతోపాటు అవుసరమైన ప్రాంతాల లో వైద్య క్యాంప్ లను ఏర్పాటు చేసి ఫీవర్ సర్వే చెయ్యాలని అన్నారు. వివిధ శాఖల వారీగా జరుగుతున్న పునరుద్దరణ పనుల వివరాలను ప్రతిరోజూ అందించాలని అన్నారు. ముఖ్యంగా రేపటి నుండి జిల్లాలో మరో సారి అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తం గా ఉండి జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులకు ఎలాంటి సెలవులను లేవని అధికారులు అందరు హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్, కామారెడ్డి ఆర్డీఓ వీణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో అన్న ప్రసాద కార్యక్రమలు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని పడగల్, వేల్పూర్ ,పోచంపల్లి, తదితర గ్రామాలలో గణేష్ మండపాల వద్ద శ్రీ రామ్ యూత్ పోచం పల్లి, పడగల్ రెడ్డి యూత్, వేల్పూర్ ఫ్రెండ్స్ యూత్, ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసా ద కార్యక్రమాలను నిర్వహించారు. మొదటగా స్వామివారికి యజ్ఞయాగా లు నిర్వహించి అనంతరం ప్రత్యేక పూజలు చేసి మహిళలు మంగళహారతు లతో స్వామివారిని కొలిచారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల యువజ న సంఘాలు కుల సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూస్తా

**-రాష్ట్ర అపెక్స్ కమిటీ మెంబర్ మామిళ్ల అంజయ్య రైతులకు భరోసా**

**సూర్య,లింగంపేట్**



మొన్న కురిసిన భారీ అకాల వర్షాలకు మండలంలో చెరువులు, కుంటలు తెగిపోయి పంట నష్టం, జరిగిందని ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూస్తానని తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కమిటీ మెంబర్ మామిళ్ల అంజయ్య లింగంపేట మండల రైతులకు భరోసా కల్పించారు. సోమవారం ఆయన లింగంపేట్ మండలంలోని లింగంపల్లి,ఐలాపూర్, లింగంపేట్,వివిధ గ్రామాలను లింగంపేట్ మున్నూరు సంఘం ఆధ్వర్యంలో సందర్శించి పంట నష్టం పోయిన రైతులతో మాట్లాడారు భారీ అకాల వర్షాలు కురిసిన లింగంపేట్ మండలంలో విపత్కర పరిస్థితి నెలకొని రైతులు నష్టపోవడం బాధాకరం అన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు 40 వేల రూపాయలు ఇచ్చే విధంగా,ఇల్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేవిధంగా ప్రభుత్వాన్ని కోరుతామని అన్నారు.వీరి వెంట మున్నూరు కాపు మండల అధ్యక్షుడు గుండ బాలకిషన్,ప్రధాన కార్యదర్శి పోకలు చిన్న మల్లయ్య,జిల్లా రైతు నాయకుడు పెద్దోళ్ళ పోచయ్య,మండల ఉపాధ్యక్షుడు గాల మంజయ్య, అనుమల రఘుపతి,రాములు, రవీందర్, కొత్త పోచయ్య, మేకల రాములు, కాలం అంజయ్య,లింగు రాజయ్య, వివిధ గ్రామాల మున్నూరు కాపు నాయకులు నాయకులు ఉన్నారు.

## మానవ హక్కుల సహాయక సంఘం ఆధ్వర్యంలో సన్మానం

**సూర్య కామారెడ్డి**



మానవ హక్కుల సహాయ సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ – అవుట్ పోస్ట్ కామారెడ్డి రైల్వే స్టేషన్ ఏ. ఎస్.ఐ. పి.రవీందర్ బాబుని సన్మానించారు. ఇటీవల కురిసిన కుండ పోత భారీ వర్షలకు కామారెడ్డి రైల్వే స్టేషన్, తలమడ్ల,బిక్నూర్ రైల్వే స్టేషన్లు పట్టాలు విరిగిపోయి రైళ్ల రాకపోకల కు ఆటంకం కలగగా రైళ్లు నిలిచిపోయాయి. భారీ వర్షము కారణంగా అతలాకుతులమైన సంఘటన చోటు చేసుకోగాదీనికి వెంటనే స్పందించిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఏ.ఎస్ఐ, సిబ్బంది రాత్రింబగలు నిరంతరం గా కష్టపడి రైల్వే లైన్ ను రిపేర్ చేయగా, గత మూడు రోజుల నుంచి ఆగిపోయిన సికింద్రాబాద్, మన్మాడ్ రైల్వే లైను ప్రస్తుతం యధావిధిగా కొనసాగిస్తూ రూట్ క్లియర్ చెయ్యడం జరిగిందన్నారు. దీనికి గాను కామారెడ్డి పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఉన్న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ అవుట్ పోస్ట్ కామారెడ్డి యూనిట్ ఏ ఎస్ ఐ శ్రీ పి రవీంద్రబాబు ను తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల సహాయ సంఘం చైర్మన్ ఎం.ఏ సలీం, సభ్యులు రవీంద్ర బాబు,రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందికి శాలువా, అప్రిసియేషన్ సర్టిఫికెట్ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సహాయ సంఘం తెలంగాణ రాష్ట్ర సలహాదారులు కేతు రమణా రెడ్డి, న్యాయ సలహాదారులు న్యాయవాది ఈక శ్రీనివాస్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వి.భాస్కర్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ పై కాంగ్రెస్ కార్యకర్తలు హర్షం

**సూర్యకామారెడ్డి**

బీసీ రిజర్వేషన్లను 42 శాతానికీ పెంచుతు అసెంబ్లీలో తీర్మానం చేయడంపై డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని బిసీ 42% రిజర్వేషన్ సాధ్యం చేస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచారుకేంద్ర ప్రభుత్వం సహకరించుకున్న రాష్ట్రంలో బీసీలకు 42%తోనే ఎన్నికలకు పోతామని ప్రకటించడం ఆయన నిబద్ధతకు నిదర్శనం కామారెడ్డి



పట్టణంలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి ఈరోజు దాన్ని అమలు చేసే భాగంలో ముందడుగు వేయడం తో బీసీలకు న్యాయం జరుగుతుంది అన్నారు అలాగే సోనియా గాంధీ గారికి రాహుల్ గాంధీ గారికి మల్లికార్జున కార్గే గారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పీసీసీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి మంత్రివర్గానికి శాసనసభ్యులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొడుగుల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్,సబ్బని శంకర్, సర్వర్, కిరణ్, సిద్ధిక్,లక్కపతిని వున్నారు.

## నిజాయితీతో డ్యూటీ చేస్తే ప్రజల్లో గుర్తింపు

- పదోన్నతులు పోలీసులకు బాధ్యతను పెంచుతాయి
- కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నిజాయితీతో కూడిన డ్యూటీ చేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర చెప్పారు.పోలీస్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ ర పదోన్నతి పొందిన నలుగురు పోలీసులను అభినందించి, పదోన్నతి చిహ్నాలను అలంకరించారు. కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా బి. వెంకటేశ్వర్లు నసురుల్లాబాద్ పోలీస్ స్టేషన్, ఎస్. రమేష్ గౌడ్, తాడ్వాయి జి.శ్రీనివాస్ బీర్కూర్,డి.దామోదర్ రాజన్న సిరిసిల్ల జిల్లా లు ప్రమోషన్ పొందారు.పోలీసు శాఖలో పదోన్నతులు బాధ్యతను మరింత పెంచుతాయనీ పదోన్నతులు పొందిన సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలన్నారు. క్రమశిక్షణతో, నిబద్ధత తో విధులు నిర్వర్తించే ప్రతి ఒక్కరికీ పోలీసు శాఖలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుందని ప్రజల సేవలో నిజాయితీగా పనిచేసే వారికి తప్పకుండా గుర్తింపు దక్కుతుందన్నారు. సీనియారిటీ ప్రకారం అందరికీ ప్రమోషన్లు లభిస్తాయన్నారు.పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ లు ఆనందం వ్యక్తం చేస్తూ, తమపై విశ్వాసం ఉంచిన ఉన్నతాధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.




## ఇండియన్ పేమెంట్స్ బ్యాంక్ ఎనిమిదవ సంవత్సర సంబరాలు

**సూర్యకామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో 8వ సంవత్సర సంబరాలను ఈరోజు కామారెడ్డి పోస్ట్ ఆఫీస్ లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్టర్ సుజిత్ కామారెడ్డి బ్రాంచ్ మేనేజర్ కవిత మేనేజర్ అభిమన్యు పోస్ట్మాస్టర్ గణేష్ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని తపాల ఆఫీసులలో అనేక పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లడం జరుగుతుంది గ్రామాలలో లేనటువంటి బ్యాంకులు చేసేటువంటి పనులు కూడా మన తపాల ఆఫీసు సేవలు చాలా ఘనంగా సర్వీసులు ఇస్తున్నాం ఈ సేవలను గ్రామ ప్రజలు జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇంకా మన ముందు ఎన్నో పథకాలు నిర్వహించాలని కామారెడ్డి ఇన్స్పెక్టర్ సుజిత్ మేనేజర్ కవిత పాల్గొన్నారు

## నూతన రేషన్ కార్డులు పంపిణీ

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల్ పచ్చల నడుకుడ గ్రామంలో నూతనంగా మంజూరు అయిన రేషన్ కార్డులను లబ్ధిదారు లకు అందజేశారు. ఈ సందర్భం గా కాంగ్రెస్ నాయకులు మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు అని చేసి చూపించడమే లక్ష్యమని పేదల పక్షాన ఎప్పుడూ ఉంటుందని అన్నారు. అనంతరం నూతన లబ్ధిదారులకు బియ్యాన్ని పంపిణీ చేశారు. నూతనంగా రేషన్ తీసుకున్న మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడు రుణపడి ఉంటామని అన్నారు రేషన్ కార్డు రావడం చాలా సంతోషం ఉందని అన్నారు . టిఆర్ఎస్ హయాంలో గత పది సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడం అలాగే చిన్న పిల్లలను రేషన్ కార్డులో యాడ్ చేయకపోవడం తో ఇబ్బందులు పడ్డామని తెలిపారు. రేషన్ తీసుకున్న మహిళలు అలాగే కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి అలాగే ఉత్తం కుమార్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి సునీల్ రెడ్డి సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుడాలమోహన్, జిల్లా కిషన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ టక్కరి గంగాధర్, ఘట్టవతల నర్సారెడ్డి, కురుమ సాయిరాం, నెహ్రూ లింగేశ్వర్, హాలేముద్దీన్, చిన్న ముత్తన్న ,గడ్డల నరసయ్య, జిల్లా భూమన్న, కురుమ రాజన్న, తదితరులు పాల్గొనడం జరిగినది.

## గణేష్ మండపాల వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమం



**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి దేవునిపల్లి లోని 12వ వార్డు దేవి విహార్ ఫేస్ టు లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల నిర్వాహకుల అన్నప్రసాద ఆహ్వానం మేరకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 12 వ వార్డు బిజెపి ఇంచార్జ్ చిన్నోళ్ల రజినీకాంత్ హాజరై భక్తిశ్రద్ధలతో వినాయకునికి ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కాలనీవాసులతో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవీ విహార్ ఫేస్ టు అధ్యక్షులు మంచాల రాజేష్ యాదవ్ కార్యదర్శి దిలీప్ యాదవ్ కోశాధికారి మహేష్ సభ్యులు అందరూ వెంకట్రావు వడ్ల భీమన్న దేవి విహార్ ఫేస్ టు కుటుంబ సభ్యులతో కాలనీవాసులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పెద్దోళ్ల గోపాల్ సిరికొండ ప్రభాకర్ కే గోవర్ధన్ రజనీకాంత్ రాము తదితరులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎంపిఆర్ ఫౌండేషన్

**సూర్య- నవీపేట్**

ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు గోదావరి నది ఉప్పొంగి ప్రవహించడంతో పరివాహక ప్రాంతాలైన మిట్టాపూర్, యంచ, అల్జాపూర్ గ్రామాలు వరదలో చిక్కుకొని మిట్టాపూర్, అల్జాపూర్ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న ఏంపిఆర్ ఫౌండేషన్ భారతీయ జనతా పార్టీ కార్య వర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన చేతుల మీదుగా సోమవారం అల్జాపూర్, యంచ, మిట్టాపూర్ గ్రామాలలో గల 3 వందల మంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ద్యాగ సరీన్ మాట్లాడుతూ. అకాల వర్షాల తో నిరుపేదలు తీవ్ర ఇబ్బందులకు గురైన విషయం తెలుసుకొన్న ఎంపీఆర్ ఫౌండేషన్ భాజపా కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం చాలా అభినందనీయమని కొనియాడారు.

## రాజంపేటలో ప్రజావాణి

**సూర్య రాజంపేట**

రాజంపేటలో ప్రజావాణి కార్యక్ర మం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సమావే శానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు హాజరయ్యారు. ఇటీవల కురిసిన తీవ్ర వర్షాల కారణంగా వరదలు సంభవించి పంటలు, రహదారులు, నివాస గృహాలకు గణనీయమైన నష్టం కలిగినట్లు ప్రజలు వివరించారు. దీనిపై కలెక్టర్ స్పంది స్తూ తహసీల్దార్‌తో పాటు సంబంధిత శాఖాధికారులు తక్షణమే పూర్తి స్థాయి నష్టపరిహార నివేదికలు సమర్పించాలన్నారు. అలాగే గ్రామాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయక చర్యలు వెంటనే అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జానకి. ఎంపీడీవో బాలకృష్ణ. మండల అధికారులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

పాత పెన్షన్ విధానాన్ని పునరు ద్ధరించాలని కామారెడ్డి ప్రభు త్వ డిగ్రీ కళాశాలలో సోమవా రం కళాశాల ఎదురుగా నిరస న వ్యక్తం చేశారు. సిపిఎస్ విధానానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్ర మాలకు మద్దతుగా కళాశాలలో సైతం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ 'సిపిఎస్ వద్దని ఒపిఎస్ విధానం ద్వారానే ప్రభుత్వ ఉద్యోగులకు భవిష్యత్తు మీద భరోసా ఉంటుం దని., రిటైర్మెంట్ అనంతర జీవితం గురించి చింత ఉండదని" అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే కిష్టయ్య, ఐక్యూఏసి మరియు అకాడమిక్ సమన్వయకర్తలు అంకం జయప్రకాష్, డాక్టర్ పి విశ్వప్రసాద్ ఆయా విభాగాల అధిపతులు, సహాయ ఆచార్యులు, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద మహా అన్నదాన ప్రసాద వితరణ

**సూర్య రెంజల్**

వినాయక శరన్న నవరా త్రుల్లో భాగంగా ఆరవ రోజు వికట వినా యకుడిగా దర్శనమిస్తూ మండ పాలలో కొలువు దీరి నడు. సోమ వారం ఆరవ రోజు సందర్భంగా రెంజల్ మండల కేంద్రంలోని శ్రీ రామ మున్నూరు కాపు గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా పూజ కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కార్యక్రమాన్ని నిర్వహించి, భక్తుల అన్న ప్రసాదన్న వితరణ కార్యక్ర మాన్ని చేపట్టారు. గ్రామ త్రిలింగ శివాలయం గణేష్ మండలి వద్ద మరి యు రెడ్డి కా సంగం గణేష్ మండపాల వద్ద, శ్రీ బాలల గణేష్ మండలి వద్ద, అన్నప్రసాధన వితరణ కార్యక్రమాలను చేపట్టారు. మండలంలోని ఆయా గ్రామాలలో కూడా గణేష్ మండపాల వద్ద అన్న ప్రసాదన్న కార్యక్ర మాలను మండపాల నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు అధ్యక్షులు శేఖర్, గణేష్ మండపాల నిర్వాకులు, మహిళలు, యువతి, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## భారతి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు**

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలో భారతి ఫౌం డేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినంద నీయమని, జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద రమేష్ చెప్పారు. సో మవారం మండల కేంద్ర ంలో వరద బాధి తులకు భారతి ఫౌండేషన్ ఆధ్వర్యం లో నిత్యవసర సరు కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతి ఫౌండేషన్ ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సామాజిక సేవా కార్య క్రమాలు చేపట్టడం అభినందనీయమని, ఈ సందర్భ ంగా వ్యవస్థాపక అధ్యక్షుడు రాజబాబు గౌడ్ ను అభినందించారు. అనంతరం భారతి ఫౌం డేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,న్యాయవాది రాజబాబు గౌడ్ 250 కుటుంబా లకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమ ంలో సీనియర్ న్యాయవాది శ్రీధర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడికొండ మల్లేశం,దేవిశెట్టి శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీనివాస్, సిద్ధారెడ్డి,శ్రీకాంత్, కళ్యాణ్, సందీప్,తేజ,విష్ణు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం ఈ నెల 6న

**సూర్య మోపాల్**

నిజామాబాద్ సార్వ జనిక్ గణేష్ మండలి వినాయక నిమజ్జనం ఈ నెల 6వ తేదీన చేయనున్నట్లు సర్వజనిక్ గణేష్ మండలి ఛైర్మెన్ బంటు గణేష్ ప్రకటించారు. 7వ తేదీన చంద్రగ్రహ ణం ఉండడంతో వినాయక నిమజ్జనా లపై సందేహాలు నెలకొన్న నేపత్యంలో ఆయన స్పష్టత ఇచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గణేష్ మండళ్ళ నిర్వాహకులు ఈ విషయాన్ని గమనించాల్సిందిగా ఆయన కోరారు. గణేష్ శోభయాత్ర మధ్యాహ్నం దుబ్బ, బలగంగాధర్ తిలక్ చౌరస్తా నుంచి ప్రారంభం అవుతుందని,నగరంలోని గణేష్ మండళ్ళ నిర్వాహకులు తమ తమ వినాయకులను రథం వెనుక నడిపే విధంగా చూడాలని కోరారు.